మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# గ్రామీణ వ్యవస్థలో ఎంతో మార్పు

**◆ గ్రామాలు ఆర్థిక పరిపుష్టి సాధించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి: మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** గడిచిన 30 సంవత్సరాలుగా ఎలాంటి గ్రామాలు చూడాలని కలలు కంటూ ఉండేవాడినో, అలాంటి గ్రామాలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఆవిష్కృతమయ్యాయి.గ్రామీణ వ్యవస్థలోమార్పు రావడమే కాక, ప్రత్యేకంగా వచ్చిన పంచాయతీ రాజ్ చట్టం వల్ల గ్రామాలు ఆర్థిక పరిపుష్టి సాధించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. అలాంటి గ్రామాలలో సాధించిన అభివృద్ధిని పదిమందికి తెలిసేలా చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా, మండలస్థాయి అధికారులకు ఉద్దేశించి జాతీయ పంచాయతీ అవార్డులపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గ్రామాలు స్వయం సమృద్ధిగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గడిచిన రెండున్న సంవత్సరాల నుండి ప్రతినెల గ్రామ పంచాయతీలకు నిధులను విడుదల చేస్తూ గ్రామ పంచాయతీల ఆర్థిక పరిపుష్టికి కృషి చేస్తున్నదని అన్నారు. పంచాయతీరాజ్ నిధులను బాగా సద్వినియోగం చేసుకున్న రాష్ట్రాలలో తెలంగాణను మించి మరోకటి లేదని, ముఖ్యంగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల పని తీరుకు ఇటీవల వచ్చిన అవార్డులే మచ్చుతునక అని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 183 గ్రామ పంచాయతీలలో ఓడిఎఫ్ గ్రామాలుగా గుర్తించి నిర్దేశించిన 9 పారామీటర్ల సాధన కోసం కృషి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాలు, ట్రాక్టర్, ట్రాలీ, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడమే కాకుండా, ఇటీవలి కాలంలో అన్ని గ్రామాలలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను కూడా ఏర్పాటు చేసిన ఘనత మనకే దక్కుతుందని, ఇలా దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదని అన్నారు. గత నాలుగు సంవత్సరాలలో గ్రామీణ వ్యవస్థను పరిశీలించి చూసినట్లయితే గత రెండేళ్లలో ఎంతో గుణాత్మక మార్పు వచ్చిందని అన్నారు. అక్టోబర్ 31 నాటికి జిల్లాలోని అన్ని గ్రామాలలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదేవిధంగా అన్ని గ్రామాలలో కృషి చేస్తూ గ్రామాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండేలా తీర్చిదిద్దడమే కాకుండా, గ్రామాలు స్వయం సమృద్ధితో ముందుకు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, గ్రామ వ్యవస్థ నిర్వీర్యం కాకుండా చూడాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జడ్పీ సీఈఓ జ్యోతి, డిపిఓ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఓ యాదయ్య, డిప్యూటి సీఈఓ మొగులప్ప,డిడబ్ల్యుఓ జరీనాబేగం,ఎంపిడిఓలు, ఎంపిఓలు హాజరయ్యారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, హాజరైన అధికారులు

# స్వచ్ఛతకు మారుపేరుగా గురుకుల పాఠశాలలు నిలవాలి

**● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**ఇటిక్యాల,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** స్వచ్ఛతకు మారుపేరుగా విద్యలో గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధి విద్యాలయాలు ముందుండాలని ప్రభుత్వం కల్పించే సదుపాయాలతో విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థులకు ఆదేశించారు. గురువారం స్వచ్ఛ గురుకుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఇటిక్యాల, ఎర్రవల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలు కస్తూర్బా గాంధి బాలికల పాఠశాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు విద్యా బోధనపై ఆరా తీశారు. వంటగది మరుగుదొడ్లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు సరిపడా ఆహారం అందించాలని, పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని, హాస్టల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారం ఉండకుండా విద్యార్థులు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఎర్రవల్లి చౌరస్తాలోని బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి హాస్టల్ వసతులు విద్యాబోధన తదితర అంశాలపై పాఠశాల ప్రత్యేక అధికారులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటగది, మరుగుదొడ్లు పాఠశాల ఆవరణ పరిశీలించారు. త్రాగునీటి వసతి సరిపోతుందా లేదా అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో చెట్లు విరివిగా నాటాలని అన్నారు. విద్యార్థినిలు మంచిగా చదివి తల్లిద ండ్రుల ఆశయాన్ని నెరవేర్చాలన్నారు. గురుకుల పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**● జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి**

**మక్తల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** సెప్టెంబర్ 1 నుండి 7 వరకు బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో సబ్ జూనియర్ షూటింగ్ బాల్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయిలో ఆడి నాలుగో స్థానం పొందిన 12 మందిలో మక్తల్ బాలికలు ముగ్గురు ఉండడం విశేషం. మక్తల్ బాలికలు శాంతినికేతన్ పాఠశాల లక్ష్మి, మహేశ్వరి, ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థిని వైష్ణవిలను, ఈనెల 8న గురువారం మక్తల్ స్థానిక గెస్ట్ హౌజ్‌లో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి జాతీయ స్థాయిలో పాల్గొన్న లక్ష్మి, మహేశ్వరి, వైష్ణవిలను అతిథి గృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో పాల్గొన్న బాలికలను అందుకు కృషి చేసిన విశ్రాంతి పిఈటి గోపాలంను అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మక్తల్ బాలికలు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఉద్యోగ విరమణ చేసి కూడా క్రీడల్లో ఉచిత శిక్షణ ఇస్తున్న విశ్రాంత పీఈటి బి. గోపాలంను అబ్రేష్, దామోదర్, రమేష్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, ఎంపిడిఓశ్రీధర్, సిఐసీతయ్య, కమిషనర్ నరసింహులు, డిఎస్పీ, డిఎఫ్ఓ, ఎంపిఓ, ఎస్పై పర్వతాలు, శాంతినికేతన్ పాఠశాల హెచ్‌ఎం డివిచారి పాల్గొన్నారు. జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొన్న బాలికలను అందుకు కృషి చేసిన పీఈటిలను జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.గోపాల్‌రెడ్డి, గౌరవఅధ్యక్షుడుసత్య ఆంజనేయులు, రఘు ప్రసన్నభట్, ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు, అంజయ్య ఆచారి, గూరకొండ శ్రీనివాసులు, నవీన్‌కుమార్, కోశాధికారి పీఈటి బి. రూప, ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ బి. అనిత, సభ్యులు, పీఈటి విష్ణువర్ధన్‌రెడ్డి, ఈశ్వర, టీచర్ బాబు అభినందించారు.


ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్

# పాదయాత్ర చేస్తుండగా మార్గమధ్యలో స్పృహ కోల్పోయిన డిసిసి అధ్యక్షుడు

**అచ్చంపేట అర్బన్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వర దేవస్థానం నుండి అచ్చంపేట కేంద్రం వరకు భారత్ జోడో యాత్రకు మద్దతుగా పాదయాత్ర చేస్తుండగా మార్గ మధ్యలో స్పృహ కోల్పోయిన డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ అచ్చంపేట సమీపంలోని హైదరాబాద్ (చౌరస్తా) వద్ద కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేస్తుండగా సాయంత్రం సుమారు 4 గం.ల సమయంలో స్పృహ కోల్పోవడం జరిగింది. వెంటనే హుటాహుటిన అచ్చంపేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగింది. చికిత్స అనంతరం ఆసుపత్రి ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన వంశీకృష్ణ షుగర్ లెవల్స్ తక్కువ కావడంతో స్పృహ కోల్పోవడం జరిగిందని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాను తిరిగి పూర్తి ఆరోగ్యంతో ప్రజల మధ్యలోనే ఉంటానని తెలిపారు.


స్పృహ కోల్పోయిన డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా.వంశీ కృష్ణ

# వినాయక నిమజ్జనం కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**◆ సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ, విడియోగ్రఫీ ద్వారా రికార్డింగ్**
**◆ విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలి, సంయమనం పాటించాలి**
**◆ నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు**


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ, హాజరైన పోలీస్ సిబ్బంది



**మక్తల్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఉట్కూర్‌లో వినాయక నిమజ్జనం సందర్భంగా 150 మంది పోలీసులు, టిఎస్ఎస్‌పి ప్లాటూన్స్, జిల్లా స్పెషల్ పార్టీ పోలీస్ ఫోర్స్‌తో ఎలాంటి అవాంచణీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ప్రజలు వినాయక నిమజ్జనం సమయంలో పోలీసులకు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. ఉట్కూర్ టౌన్‌లోని రైతువేదిక హాల్‌లో వినాయక నిమజ్జనం బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సమయంలో తీసుకోవాలని చర్యలు గురించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల క్షేమంకోసం ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండిమనకు అప్పగించిన విధులను అంకితభావంతోనిర్వహించాలని ఎస్పీ తెలిపారు. జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24/7 పర్యవేక్షిస్తూ సంబంధిత పోలీస్ అధికారులకు తగిన సూచనలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఉట్కూర్ నిమజ్జనం చేసే పెద్ద చెరువు దగ్గర విధుల్లో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని, విగ్రహాలు వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లల్ని చెరువు దగ్గరికి రానివ్వరాదని తెలిపారు. ఉట్కూర్‌లో ప్రార్థన మందిరాల దగ్గర విధులు నిర్వహిస్తున్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఏమరపాటుగా ఉండరాదని, ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పోలీసులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు సంయమనం పాటించాలని ఎక్కడ డ్యూటీ వేస్తే అక్కడే ఉండి తమ కర్తవ్యాన్ని అంకితభావంతో నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ ఫోర్స్‌ను, పికెట్స్ మొబైల్ పెట్రోలింగ్, ఫుట్ పెట్రోలింగ్, స్ట్రైకింగ్ ఫోర్స్, మండపాల దగ్గర మొదలగు విధులు నిర్వర్తించే వారు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఈ బందోబస్తు విధుల్లో ఉన్నవారు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకునేందుకు గణేష్ ఉత్సవాల బందోబస్తు ఒక ఛాలెంజ్ లాంటిదని అంతేకాక ప్రజల ఆదరాభిమానాలు పొందడానికి ఇది ఒక చక్కటి అవకాశం అని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటివ్వక గణేష్ నిమజ్జనం జయప్రదంగా ముగిసేలా, తెలంగాణశాఖకు మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ కె.సత్యనారాయణ, సిఐలు సీతయ్య, రామ్‌లాల్, ఆర్ఐ కృష్ణయ్య, జిల్లా పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-గద్వాల జిల్లా ఎస్పీ జె.రంజన్ రతన్ కుమార్**

**గద్వాల క్రైమ్ సెప్టెంబర్8 ప్రభాతవార్త:** జిల్లాలో గత మూడు రోజుల నుండి అనుకోకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలో ప్రధాన రోడ్లు గ్రామీణ ప్రాంత రోడ్ల మీద వాగులు ఉధృతంగా ప్రవహిస్తునందున అటుగా వెళ్లె వారు సాహసాలు చేసి ప్రమాదాలుకు గురికాకుండా జాగ్రతత్తగా ఉండాలని పాత ఇంట్లు శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన చర్యలు తీసకోవడం జరుగుతుందని ఎస్పీ శ్రీ.జె. రంజన్ రతన్‌కుమార్ ప్రజలకు సూచించారు.జిల్లాలో మూడు రోజుల నుండి రాత్రి వేళల్లో అనుకోకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది తగిన ఏర్పాట్లతో చేపట్టవాల్సిందిగా చర్యల గురించి జిల్లా ఎస్పీ పలు ఆదేశాలు జరిచేయడం జరిగింది.వర్షాలతో విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అకకాశం ఉందని జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా వారిని జాగృతం చేయాలని అలాగే విద్యుత్ సరఫరాలో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. భారీ వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్ -100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9494921100 నెంబర్లకు సమాచారం అందించినచో తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతుమని జిల్లా ఎస్పీ తెలిపారు.

# జీవ వైవిధ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలి

**● జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆర్.లోక్‌నాథ్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** జీవ వైవిధ్యం చట్టం అమలులో(బీఎంసీ) జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు కీలక పాత్ర పోషించాలని జడ్పీ ఛైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల భవనాల సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర జీవ వైద్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన జీవ వైవిధ చట్టవ 2002 పై సర్పంచులు, ఎంపీటీసీ లు, జడ్పీటీసీ లకు ఒక్క రోజు శిక్షణ, అవగాహన కార్యక్రమానికి జడ్పీ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జడ్పీ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషాతో కలిసి జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో జీవ వైవిధ్యం చట్టం అమలులో జీవ వైవిధ్య యాజమాన్య కమిటీలు కీలక పాత్ర పోషించాలన్నారు. మానవ మనుగడలో వృక్ష సంపద, జీవ రాసులు, వన్యప్రాణులు సంరక్షించడంలో ప్రజలను భాగస్వాములు చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ప్రాంతీయ సమన్వయకర్త శిల్పి శర్మ మాట్లాడుతూ జీవవైవిధ్యం చట్టం 2002 ముఖ్య ఉదశ్యం జీవ వనరులను సంరక్షించడంలో కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రయోజనాలను వినియోగించడంలో జీవ వైవిధ్య యాజమాన్య కమిటీలబాధ్యతను హక్కులను వివరించారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ టెక్నికల్ అసిస్టెంట్ అసద్ గోపి, పద్మ బిఎంసీ లు కార్యాచరణ, రిజిస్టర్ నిర్వహణవంటి అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో అటవీ శాతం తక్కువగా ఉన్నదని అటవీ శాతాన్ని పెంపొందించాలని అన్నారు. అటవీ శాతం పెరిగితే జీవజాలాలు పెరుగుతాయని అన్నారు. పిల్లలను అప్పుడప్పుడు అడవులకు తీసుకెళ్లి చూపించాలని అన్నారు. గ్రామ పంచాయితీలకు జాతీయ అవార్డులు ఇస్తారని గ్రామ పంచాయితీలు పోటీపడి పని చేయాలన్నారు. అదనపు కల్టెర్ ఆశీశ్ సంగ్వాన్ మాట్లాడుతూ ఇటీవల వర్షాలు ఎక్కువగా వస్తున్నందున వరదలు వచ్చే ప్రమాదం ఉందని సర్పంచులు అప్రమత్కతంగా ఉండాలని అన్నారు. పోషణ మాసం నడుస్తున్నందున గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఓటర్ కార్డుకు, ఆధార్ కార్డు అనుసంధానం చేసే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.రెవెన్యూ కలెక్టర్ వేణు గోపాల్ మాట్లాడుతూ 16న ర్యాలీ, 17న జెండావిష్కరణ 18న స్వాంస్కృతిక కార్యక్రమాలు కళాకారులకు సన్మానం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీఓ పీడీ నరసింహులు, సర్పంచులు, జడ్పీటీసీ లు,ఎంపీపీ, ఎంపీటీసీ లు తదితరులు ఉన్నారు.


జడ్పీ ఛైర్మన్‌కి జ్ఞాపికను అందజేస్తున్న రాష్ట్ర జీవవైవిధ్య సభ్యురాలు

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

**- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం**

**గద్వాల సెప్టెంబర్8 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ కార్యాలయమంలో నూతన జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా జంబు రామన్‌గౌడ్ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప హజరైయ్యారు.ఎమ్మెల్యేకి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే రాష్ట్ర ఛైర్మన్ సమక్షంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన జంబు రామన్‌గౌడ్ శాలువతో ఘనంగా సత్కరించారు. గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతుందన్నారు.కొత్త జిల్లాల్లో జిల్లా గ్రంథాలయ శాఖ ఏర్పాటుతో పాటు పోటీ పరీక్షలకు పరిపడా పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.పుస్తక పఠనంతో జ్ఞానంతోపాటు విజ్ఞానం పెంపొందుతుందని తెలియజేశారు. అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి మౌలిక సదుపాయాలను కల్పిస్తూ గ్రంథాలయం రాష్ట్రంలోనే నెంబర్‌వన్ గ్రంథాలయ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయాలు అభివృద్ధికి రాష్ట్ర వినియోగాదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప రూ.2 లక్షలు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జంబు రామన్ గౌడ్‌కు రూ. 2 లక్షలు అలాగే సివిల్ సప్లై కాంట్రాక్టర్ శ్రీధర్‌గౌడ్ లక్ష రూపాయలు మరియు ఎల్కూర్ నీలీ శ్రీనివాసులు లక్ష రూపాయలు చొప్పున విరాళం ప్రకటించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రంథాలయ ఛైర్మన్‌ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బియస్ కేశవ్, జెడ్పివైస్ ఛైర్మన్ సరోజమ్మ వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ రామేశ్వరమ్మ, ఎంపిపిలు విజయ్, జెడ్పిటిసిలు, బాసు శ్యామల, రాజశేఖర్, ప్రభాకర్‌రెడ్డి,తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాకు చేరిన బతుకమ్మ చీరలు

**-జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు**

**నాగర్‌కర్నూల్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** ఈ ఏడాది 32 రకాల డిజైన్లతో 1,12,000ల బతుకమ్మ చీరలు జిల్లాకు చేరాయని బతుకమ్మ చీరలను నాగర్‌కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ గోదాంలో నిల్వచేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు గురువారం తెలిపారు. జిల్లాలో 2,99,012 మంది అర్హులైన ఆడపడుచులు ఉన్నారని వారందరికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీకైన బతుకమ్మ పండగకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. ఆడబిడ్డలు సంతో షంగా పండగ నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో సర్కారు కానుకగా ప్రతిఏటా చీరలను పంపిణీ చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లాకు1,12,000లబతుకమ్మ చీరలు రావడంతో వ్యవ సాయ గోదాంలలో నిల్వ చేశామని రానున్న ఒకటి రెండు రోజుల్లో జిల్లాకు కావలసిన చీరలన్ని రానున్నాయని ఆయన తెలిపారు.



# కోయిల్‌సాగర్‌కు భారీగా వరద

**▶▶ 4 షెట్టర్లు తెరచి దిగువకు నీటి విడుదల**
**▶▶ ఈ ఏడాది ఇన్ని షెట్టర్లను తెరువడం అదే మొదటిసారి**


కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్లను తెరచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

**దేవరకద్ర రూరల్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** వర్షాలు సమృద్ధిగా కురుస్తుండటంతో జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు వరద ఉధృతి గురువారం బాగా పెరిగింది. దీంతో ప్రాజెక్టు 4 షెట్టర్లను ఫీటున్నర ఎత్తు తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది ఇంత పెద్ద మొత్తంలో షెట్టర్ల ను తెరువడం అదే మొదటిసారి. ప్రాజెక్టుకు 13 షెట్టర్లు ఉన్నాయి. అయితే ముందు జాగ్రత్తగా ఈ షెట్టర్లను తెరిచారు. రోజు రోజుకు ప్రాజెక్టులోకి వచ్చి చేరే నీటి ఉధృతి అంచనాలకు మించి వచ్చి చేరుతుంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 32.3 ఫీట్లకు వచ్చి చేరింది. అయితే ప్రాజెక్టు నీటిమట్టం ప్రస్తుతం పూర్తి స్థాయికి చేరింది. దీంతో ప్రాజెక్టు షెట్టర్లను సంబందిత అధికారులు తెరచి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలోభారీ వర్షాలు కురుస్తుడటంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ పెద్దవాగులనుండి నీరు ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో వచ్చి చేరడం కొనసాగుతూనే ఉంది.దీంతో ప్రాజెక్టులో త్వరగా నీటి స్థోమత పెరుగుతుంది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది.జలసవ్వడి చూపరులనుమంత్రముగ్దులను చేస్తుంది.ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానిక అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌నుచూడటానికి తరలివస్తున్నారు.

**ఉరకలేస్తున్న బండర్‌పల్లి వాగు:** కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్‌ను తెరువడంతో బండర్‌పల్లి వాగు ఉరకలేస్తుంది. వాగు నిండా నీరు వెళ్తుంది. బండర్‌పల్లి వద్ద పాత అంతర్జాతీయ రహదారిపై ఉన్న పాతవంతెనను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో,అప్పటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో చెక్‌డ్యాంగా మార్చారు. అంతేగాకుండా ఈ వాగు పై పలు చెక్‌డ్యాంను నిర్మించారు.దీంతో వాగు పరిసరగ్రామాలలోభూగర్భజాలలు బాగా పెరిగాయి. వాగు పరిసరాలలో దాదాపు 20 గ్రామాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర,చిన్నచింతకుంట,నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలాలలో ప్రాజెక్టు పరిదిలోకి వస్తాయి. దీంతో ఈ గ్రామాలలో వాగు ప్రభావం బాగా కనిపించింది.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**కల్వకుర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన రూ.41,500 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిటవరమన్నారు. అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారని, సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారు. అదే విధంగా కడ్తాల్ మండలం చిన్న వేములొనిబావి తాండలో వినాయక నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్సీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామానికి చెందిననర్సింహ్మా యాదవ్ మృతి చెందడంతో ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే గ్రామానికి చెందిన రాజుయాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండటంతో రాజుయాదవ్‌ను పరామర్శించి రూ.2వేల ఆర్థిక సహయం అందించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మనాయక్, నరేష్, పత్య తదితరులు ఉన్నారు.



## అన్నాసాగర్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆల





పలు కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**భూత్పూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం తన స్వగ్రామం అన్నాసాగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోస ం ప్రవేశపెట్టిన దళిత బంధులో ఎంపికైన ముగ్గురు లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్ల ఎమ్మెల్యే ఆల ప్రారంభించారు. ఇరువురు డైరీ ఫాంలు, ఒకరు ఏర్పాటు చేసుకున్న ఎంఎస్ఆర్ ఆన్‌లైన్ మీ సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతం ఏర్పాటైన దేవరకద్ర నియోజక వర్గ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగాఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి కదిరేశేఖర్‌రెడ్డితో పాటునాయకులు వామన్‌కుమార్‌గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, సత్తూరు చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయులు, శ్రీనివాస్‌రెడ్డి ఇతర నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## సామన్‌పల్లి, మంతన్‌గోడ్ మధ్య నిలిచిన రాకపోకలు



సామన్‌పల్లి, మంతన్‌గోడ్ మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

**మక్తల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మంతన్‌గోడ్ పెద్దచెరువు అలుగు పారడంతో దత్తాత్రేయ స్వామి ఆలయం సమీపంలో ఉన్న బ్రిడ్జిపై నీరు ప్రవహించడంతో సామన్‌పల్లి, మంతన్‌గోడ్ మధ్ య రాకపోకలు నిలిచిపోయాయి. చెరువు అలుగు తగ్గితే తప్ప రాకపోకలు ప్రారంభం సాధ్యం కాదని ప్రజలు, ప్రయాణీకులు అంటున్నారు. అధికారులు స్పందించి ఈ బ్రిడ్జికి నిర్మాణ పనులు చేపట్టి ఎత్తు పెంచి ప్రజల అవసరాలను తీర్చాలని వర్షాకాలం సమయంలో గ్రామానికి గ్రామానికి మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అధికారులు స్పందించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సంపూర్ణ అక్షరాస్యతతోనే పురోగతి



**లింగాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు అక్షరాస్యులు అయితే అన్ని రంగాలలో పురోగతి సాధించవచ్చని క్యాంపు రాయవరం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు అన్నారు. గురువారం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ చెంచు పెంటల నుండి తరలివచ్చిన చెంచు గిరిజనులు లింగాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అక్షరాస్యత ప్రాముఖ్యతపై జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. చదువుకున్న ప్రతి వ్యక్తి ఒక నిరక్షరాస్యునికి అక్షరజ్ఞానం అందిస్తే నిరక్షరాస్యతకు తావుండదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు వెనకబాటు తనానికి నిరక్షరాస్యతే కారణమన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలిస్తే, ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను పెంపొందించుకోవాలని సూచించారు. చదువు వల్ల కలిగే ప్రయోజనాలను వక్తలు వివరించారు. కార్యక్రమంలో ఆర్డీటి సిఓలు వెంకటేష్, నారాయణమ్మ, క్యాంపు రాయవరం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, చెంచు నాయకులు సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పనులను పరిశీలించిన అధికారులు



**పెంట్లవెల్లి, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** మండల పరిదిలోని వెంకల్, మల్లేశ్వరం గ్రామంలో ఎత్తిపోతల పనులను పరిశీలించిన ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ శ్రీనివాస్, ఏఈ అశోక్, ఎమ్మెల్యే ఆదేశానుసారం అధికారులు వచ్చి రెండు ప్రదేశాలను పరిశీలించడం జరిగింది. ఆసరా పింఛన్‌లను పంపిణీ చేసే కార్యక్రమంలో మాట ఇచ్చిన ప్రకారం అధికారులను పంపి వారి మాటను నిలబెట్టుకునేందుకు గ్రామం తర పున సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పరిశీలనకు వచ్చిన అధికారుల వెంట గ్రామ సర్పంచ్ టి. నాగరాజు ఉండి వారికి అన్ని విషయాలు చెప్పడం జరిగింది. పనులు త్వరగా పూర్తి చేయాలని పంటలకునీటి సరఫరా చేసేవిధంగా కృషి చేయాలని అధికారులను గ్రామం తరపున కోరడం జరిగింది.

## భారత్ సాంప్రదాయాలకు పుట్టినిల్లు



**కల్వకుర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఆచారాలకు, సాంస్కృతి, సాంప్రదాయాలకు పుట్టినిల్లు మన భారతదేశమని టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వెంకటరమణ ఆసుపత్రి ముందు ఆవరణలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్వంగ ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వజన హితం కోసం ఆచార సాంప్రదాయాలను కొనసాగిస్తూ తరాల నుంచి నేటి వరకు దైవ చింతనతో మెలిగితే ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడిచే విజ్ఞానవంతులుగా పునీతులవుతారని ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్త బృందం సభ్యులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉత్స వ కమిటీ సభ్యులుబృంగిఆనంద్‌కుమార్‌తో పాటు పలువురు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏజాస్, నాయకులు వెంకటేష్, దున్న సురేష్, శివ తదితరులు ఉన్నారు.

## నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కంది ప్రవీణ్ ఎన్నిక



ఉత్సవ కమిటీ అధ్యక్షులు కంది ప్రవీణ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దసరా పర్వదిన వేడుకలను పురస్కరించుకొని నిర్వహించే దేవీశరన్న వరాత్రోత్స వాలకు ఉత్స వ కమిటీ ఎన్నికను ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కంది ప్రవీణ్‌తో పాటు మరి కొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఉత్స వ కమిటీ అధ్యక్షుడితో పాటు కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కలిమిచెర్ల రమేష్, శివ్వ జగదీశ్వర్, చిగుల్లపల్లి శ్రీధర్, గంప శ్రీనివాసులు, వాస శేఖర్, దాచేపల్లి నరసింహ స్వామి, పోల విజయ్, నీల లింగం, పానుగంటి వెంకటేష్, కొండూర్ కృష్ణయ్య, నారాయణ, రాజు, గోవింద్ చంద్రయ్య, గార్లపాటి శ్రీను, దుగ్గి వెంకటేష్ ఉన్నారు.

## వీఆర్‌ఎల బైక్ ర్యాలీ



**వెల్దండ, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖలో గ్రామ సేవకులుగా విధులు నిర్వర్తిస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దీక్ష గురువారానికి 46వ రోజుకు చేరుకుంది. హైదరాబాద్-శ్రీశైలం జాతీయరహదారిపై బైక్‌ర్యాలీ చేపట్టారు. బైక్ ర్యాలీకి హాజరై వీఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్, కోచైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్‌ఎల జీవితాలతో చెలగాటమాడుతోందని, పరిష్కారం కోసం దీక్షలు చేస్తూ రెండు నెలల సమయం కావస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని, ప్రభుత్వం స్పందించి వెంటనే వీఆర్‌ఎల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఎలు దయాకర్, బంగారు, సహదేవ్, అంజి, బాల్‌రాంతో పాటు తదితరులు ఉన్నారు.

# మంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- వెల్టూరును మండల కేంద్రం చేయాలనడంలో న్యాయం ఉంది
- మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి
- దీక్ష శిబిరానికి రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ



దీక్ష శిబిరానికి మద్ధతు ప్రకటించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి

**పెద్దమందడి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** వెల్టూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరడంలో 100% న్యాయం ఉందని ప్రభుత్వం వెంటనే ప్రజల సౌకర్యార్థం వెల్టూరు ను మండలంగా ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. వెల్టూరు స్టేజ్ దగ్గర గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని గురువారం రావుల రవీంద్రనాథ్ రెడ్డి సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పలు దపాలుగా అవసరం మేరకు రాష్ట్రంలోని వివిధ మేజర్ గ్రామ పంచాయితీలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తుందని అందులో భాగంగానే వెల్టూరు ను మండల కేంద్రగా ఏర్పాటు చేయాలని కోరుతూ వెల్టూరు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారని ఆయన అన్నారు. వెల్టూరు మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో దీక్ష శిబిరం చేస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడి హోదాలో ఉన్న ప్రస్తుత మంత్రి నిరంజన్ రెడ్డి వెల్టూరు ను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు మంత్రి హామీ ఇచ్చారని ప్రజలకు ఇచ్చిన ఆ హామీని మంత్రి నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. వెల్టూరు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షల శిబిరానికి రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట బీజేపీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ భరత్ భూషణ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బలిద్‌పల్లి ప్రతాప్ రెడ్డి, కిసాన్ మోర్చ నాయకులు రామన్ గౌడ్, పెద్దమండడి కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణయ్య, విటల్ రెడ్డి, జేఏసీ నాయకులు రమేష్, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా రెడ్డి, సురేష్, ఆనెల వెంకటయ్య, బోయ శ్రీనివాసులు, తిరుపతయ్య, యాదయ్య, ఉదయ్, భగవంత్‌రెడ్డి, శ్రీకర్ సాగర్, అడవి అన్న, శివ, ఆనెల సురేష్, బాల నరసింహ, తెలుగు వెంకటయ్య, మెరుగు చిన్న కురుమయ్య, బాలరాజు, బలిద్‌పల్లి కురుమూర్తి, మహేష్, రవి, గట్లకానాపురం రమేష్, చిలకటోనిపల్లి వెంకటేష్, రాజా గౌడ్, మోజర్ల అశోక్, అనిల్, రాజేష్, పీటర్ కురుమయ్య, బలిద్‌పల్లి మన్నెంకొండ తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విఆర్‌ఎలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడాలి

- మండల విఆర్‌ఎల సంఘం అధ్యక్షుడు కె.రాములు
- విఆర్‌ఎల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ
- 46వ రోజుకు చేరిన విఆర్‌ఎల సమ్మె



సిసి కుంటలో విఆర్‌ఎల సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**చిన్నచింతకుంట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** అసెంబ్లీ సాక్షిగా సీఎం కెసిఆర్ విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ రాష్ట్ర విఆర్ ఎల జెఎసి పిలుపు మేరకు విఆర్‌ఎలు చేపట్టిన సమ్మె గురువారం 46వ రోజుకు చేరుకుంది. తహసిల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ప్రభుత్వం విఆర్‌ఎల సమ్మె పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడంతో మండల విఆర్‌ఎల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర విఆర్‌ఎల జెఎసి పిలుపులో భాగంగా మోటార్ సైకిల్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షుడు కె. రాములు మాట్లాడుతూ విఆర్‌ఎలచే ప్రభుత్వ వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారిని ఉద్యోగులుగా గుర్తించడం లేదని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ ద్వారా జీతాలు అందించాలని విఆర్‌ఎలకు పదోన్నతులు కల్పించి 50 సంవత్సరాలు దాటిన విఆర్‌ఎల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దాకా రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు సమ్మె కొనసాగిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల విఆర్‌ఎల సంఘం నాయకులు దేశన్న, కావలి రాజు, భీమన్న, రఘుశ్వార్, నాగరాజు, రాజేశ్వరి, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరం కోసమే అంబేద్కర్ విగ్రహాన్ని జరపాల్సి వచ్చింది

- బీహెచ్‌పీఎన్ అధ్యక్షుడు సిరిగిరి మన్నెం



**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** గురువారం బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం ఆధ్వర్యంలో వనపర్తి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరించారు. ఈ సమావేశానికి ఎడవల్లి వీరప్ప, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు, వనపర్తి జిల్లాడాక్టర్ బిఆర్ అంబేద్కర్ జగ్జీవన్ ఉత్స వాల కమిటీ చైర్మెన్ అధ్యక్షతన వహించాలన్నారు. ఈ సందర్భంగా సిరిగిరి మన్నెం మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో రోడ్ల వెడల్పు కార్యక్రమం విస్తీర్ణంలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని కొంత జరిపి పునర్ నిర్మించడం జరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని జరిపి నిర్మించడం మాకు సంతోషదాయకం అని అన్నారు. ప్రజల రాకపోకల సౌకర్యా నిమిత్తం అంబేద్కర్ విగ్రహన్ని జరపల్సి వచ్చిందని అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడానికి మాట్లాడుకోవడానికి మరియు ధర్నాలు, జయంతి, వర్ధంతి ఉత్స వాలు జరుపుకోవడానికి మంచిగా వీలుంటుందని అన్నారు. కాబట్టి బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి తరుపున హర్షిస్తున్నాము అని అన్నారు. వనపర్తి లో రోడ్ల వెడల్పులో భాగంగా ప్రజల సౌకర్యం నిమిత్తం అంబేద్కర్ విగ్రహాన్ని పునర్‌ప్రతిష్ఠ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాక మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, అధికారులకు అందరికి కృతజ్ఞతతెలియజేశారు. ఈకార్యక్రమంలో చంద్రయ్య, వెంకటేష్, కృష్ణయ్య, శంకర్, ఆనంద్, శేఖర్, దేవదర్, మహేష్, గణేష్, శంకర్, రాజు, మహేష్, రాఘవేంద్ర, రమేష్, మాసన్న, ఆనంద్, శివాజీ, రమేష్, వెంకటయ్య, జగదీష్, రాములు, హరీష్, వీరన్న, వెంకటన్న, మన్నెం తదితర నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బాలాజీ, బాలచంద్రుడులను సన్మానిస్తున్న ఎంఈఓ నాగయ్య, ఇతర ఉపాధ్యాయల సంఘాల నాయకులు



**భూత్పూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల్లో భూత్పూర్ మండలానికి చెందిన ఇరవురు ఉపాధ్యాయులు ఎన్ బాలాజీ, బాలచంద్రుడులను గురువారం మండల విద్యాశాఖాధికారి నాగయ్య భూత్పూర్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వం ఆసుపత్రి ఆవరణలో ఘనంగా సన్మానించారు. బాలాజీ తాటికొండ జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తుండగా, బాలచంద్రుడు మద్దిగట్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోఉపాధ్యాయుడుగా కొనసాగుతున్నారు. సన్మాన కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల సభ్యులు, మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగ య్య మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి నిస్వార్థంగా సేవలందిస్తున్న బాలాజీ, బాలచంద్రుడులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షింపతగ్గ అంశమని, వీరిరువురి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పనిచేస్తూ అందరి మన్నల్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శంకరాచారి, ఆసుపత్రి సీహెచ్ఓ బొర్ర రామయ్యతో పాటు ఎమ్మార్పీలు ఇక్రం, ఠాగూర్, పీఆర్‌టీయూ రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాంరెడ్డి, మండల అధ్యక్షుడు సత్తూరు బాల్‌రాజ్‌గౌడ్ నాయకులు అజయ్, మీర్జాఖలీముల్లా, అజిత్ హుస్సేన్, వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆత్మగౌరవ భవనం కేటాయింపు

**శ్రీరంగాపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం కేటాయించిన స్థల పత్రాలను గురువారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం 41 బీసీ కుల సంఘాలకు ఆత్మ గౌరవ భవనాల నిర్మాణ కోసం కోకాపేట, ఉప్పల్, భగాయత్ లో వేల కోట్ల విలువైన 87.3 ఎకరాల భూమిని కేటాయించింది. భవన నిర్మాణాలకు రూ.95.25 కోట్ల నిధులు మంజూరు చేసింది ఏక సంఘాలుగా ఏర్పడిన 24 బీసీ కుల సంఘాలకు స్థల కేటాయింపు కాపీని అందించారు. మరో 11 సంఘాలు సైతం ఇటీవల ఏకసంఘాలుగా ఏర్పాటుయ్యాయి. వాటికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్, సెక్రటరీ బుర్ర వెంకటేశం, చేతుల మీదుగా వాల్మీకి ఆత్మగౌరవ భవనానికి సంబంధించిన ప్రొసీడింగ్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యకార్యచరణ కమిటీ సభ్యులు హరి శంకర్ నాయుడు, గొంధి వెంకటరమణ, రేపల్లి, కృష్ణ, విజయ్ కుమార్, మండ్ల వేణుగోపాల్, రామ్మూర్తి నాయుడు, ఉంగ్లం తిరుమల్, పెద్ద ముక్కుల రవి, నరేష్ నాయుడు, బొగ్గు వెంకటేష్, అయ్యన్న, ఆశన్న, ఇతర వాల్మీకి నాయకులు పాల్గొనడం జరిగింది.



మంత్రుల చేతుల మీదుగా ప్రొసిడింగ్ అందుకుంటున్న వాల్మీకి నాయకులు

## లింగోజిరావు ఆశయాలను కొనసాగిస్తాం

### -సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

**తెల్కపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కామ్రేడ్ లింగోజిరావు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. గురువారం లింగోజిరావు 9వ వర్ధంతిని గడ్డంపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ రైతాంగ పోరాటంలో కొరియర్‌గా పని చేసి అనేకసార్లు జైలు జీవితాన్ని గడిపారని అన్నారు. నాగర్‌కర్నూల్ ప్రాంతంలో మార్క్సిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. గడ్డంపల్లి గ్రామంలో కూడా 400ల ఎకరాలను పేదలకు పంపిణీ చేశారని అన్నారు. లింగోజిరావు తనస్వార్థం కోసం ఎప్పుడు పని చేయలేదని నిరంతరం పేద ప్రజల పక్షాన తుదిశ్వాస ఉన్నంతవరకు పోరాడారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు జి. అశోక్, గ్రామ సర్పంచ్‌లక్ష్మయ్య, నాయకులు కాశన్న, రామయ్య, నందిపేట భాస్కర్, నవీన్, శ్రీకాంత్, సత్యనారాయణ, తారా సింగ్, లింగోజీరావు కుమారుడు జగన్మోహన్‌రావు, గ్రామస్తులు మల్లయ్య, బుచ్చన్న, నిరంజన్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి. మోహన్

**అచ్చంపేట అర్బన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు, కూలీల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయనున్నట్లు భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి. మోహన్ అన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఆయనను గురువారం పట్టణంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు ప్రణాళికతో ముందుకెళ్లే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు గుర్తింపు కార్డులు తీసుకోవాలని, భీమా సౌకర్యం పొందే విధంగా కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని భవన నిర్మాణ రంగాల కార్మికుల సహకారంతో జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు ఐలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిచంద్ర, నాయకులు సూర్యం, శ్రీనివాసులు, వెంకటయ్య, తిరుపతయ్య, ఆనందం, సైదులు పాల్గొన్నారు.

## పోలీస్ పరీక్షల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు న్యాయం చేయాలి



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 60%నుంచి 40% కటాఫ్ మార్కులు తగ్గించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంధం భగత్ మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలో రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రిజర్వేషన్లు అమలు చేయకుండా దళిత గిరిజన అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేని యెడల కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు గంధం గట్టన్న, మల్లెపు నరసింహ, డి. చంద్రశేఖర్, బీసన్న, ఐద్వా, జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల, నాయకులు బాలకిష్య, సీ. నరసింహ, మహీంద్రనాథ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రానికి మంత్రి నిరంజన్ రెడ్డి రాక

**శ్రీరంగాపురం, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నేడు రంగ సముద్రంలో లక్ష చేప పిల్లలు వదులుటకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వస్తున్నారని తెరాస నాయకులు తెలిపారు. ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేపల పెంపకాన్ని ప్రోత్స హిస్తున్నది. గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించిన మత్స్యకారులకు టీఆర్ఎస్ తిరిగి వెలుగులు నింపారు. ఇందులో భాగంగా గత ఐదేండ్లుగా మత్స్యకారులకు 100% సబ్సిడీతో చేప పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది. ఈ కార్యక్రమంఅనంతరం తహసి ల్దార్ కార్యాలయం దగ్గర మండలంలోని అన్ని గ్రామాల్లో నూతనంగా మంజూరైనా కొత్త పెన్షన్ లు మంత్రి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుంది. కావునమండలంలోని పెన్షన్ లబ్ధిదారులు, ప్రజాప్రతి నిధులు అధికారులుఈకార్యక్రమం పాల్గొనాలని తెరస నాయకులు తెలిపారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె ఆగదు

**పాన్‌గల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** వీఆర్ఏ ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిదవధిక సమ్మెను విరమించేది లేదని వీఆర్ఏ ల సంఘం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ అన్నారు. వీఆర్ఏల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు పాన్‌గల్ తహసిల్దార్ కార్యాలయం ముందు సహాయకులు చేపడుతున్న నిరవధిక సమ్మె రోజుకు చేరుకుంది గురువారం సమ్మె దీక్షకు జిల్లా జేఏసీ నాయకులు మద్దతు ప్రకటించి మాట్లాడారు, సమ్మె 100 రోజులైనా ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. రెవెన్యూ ఉద్యోగుల సహకారం తీసుకొని పెన్‌డౌన్ చేయించైనా వీఆర్ఏల సమస్యల పరిష్కారం మోటు పట్లు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తమ సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ ల జేఏసీ జిల్లా చైర్మెన్ రమేష్, నాయకులు తిరుపతయ్య, పాన్‌గల్ మండల అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెనిమిళ్లలో అన్నదాన కార్యక్రమం

**ఉప్పునుంతల, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** మండలంలోని పెనిమిళ్ల గ్రామంలో గురువారం సిద్ధివినాయక మంటపం వద్ద మాజీ సర్పంచ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జకా z చంద్రశేఖర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో భగత్ సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్, పర్వత్‌రెడ్డి(రాజు), భగత్‌సింగ్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ఆసరా పింఛన్ ధృవపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్,సెప్టెంబర్8 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలంలోని మందిపల్లి గ్రామ రైతు వేదికలో 37 మంది లబ్దిదారులకు నూతన ఆసరా పింఛన్ ప్రొసీడింగ్, ఐడి కార్డులను పంపిణీ ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను అందించడం జరుగుతుందని ఏరాష్ట్రంలో కూడాఅమలు చేయలేని పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గ్రామాలలో ఉండే ప్రతి ఒక్కరు సమన్వయంతోఅభివృద్ధికి సహకరించుకోవాలని వారన్నారు.కార్యక్రమంలో ఎంపిపి, జడ్పీటిసి,గ్రామసర్పంచ్,ఎంపిడిఓతోపాటుటిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నీట్‌లో మెరిసిన నిడుగుర్తి యువతేజం

**ఉట్కూర్,సెప్టెంబర్8 ప్రభాతవార్త:** మండలంలో గురువారం నిడుగుర్తి గ్రామానికి చెందిన చదువుల తల్లి మంజుల, తండ్రి అంజయ్యల కుమారుడు హరీష్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్ష ఫలితాలలో 549 మార్కులతో 49167 ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం పట్ల నిడుగుర్తి గ్రామ ప్రజలు హర్షం వ్యకత ం చేశారు. పేదరికం, గ్రామీణ నేపథ్యం ఉన్నత చదువులకు దూరం కాదని, కష్టపడే తత్వం ప్రతి విద్యార్థి అలవర్చుకుని గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో గ్రామపెద్దలు, మండలపరిషత్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల బృందం విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న బిజెపి నాయకులు శ్రీకాంత్

**లింగాల,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి ఆపదలో ఉన్న కుటుంబానికి అచ్చంపేట నియోజకవర్గం బిజెపి నాయకులు శ్రీకాంత్ భీమా ఆర్థిక సాయం అందించి ఉదారత చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన లింగాలలోని బంజారా కాలనీలో అనారోగ్యంతో బాధపడుతూ కాట్రావత్ గుండ్యానాయక్ మృతి చెందాడు. కుటుంబం ఆపదలో ఉండటాన్ని గుర్తించి చలించిపోయిన శ్రీకాంత్ భీమా గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల మృతుని భార్య రాజీభాయ్‌కి అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఈకుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు విస్తృత పరిచి బడుగు, బలహీన వర్గాలకు, నిరుపేద విద్యార్థులకు చేయూత అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిన భూ పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

**అమరచింత,సెప్టెంబర్8 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా అమరచింత మున్సిపల్ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఎం)పార్టీ ఆధ్వర్యంలో 3వ రోజు దుబాయ్ కుంటలో పేదలకు పేదలకు ఇండ్ల స్థలాలకు (హద్దులు) చూపించాలని వారికి డబుల్ బెడ్‌రూమ్ కేటాయించాలని స్థలం దగ్గరకెళ్లి హద్దులు పాతుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి అమరచింత మున్సిపల్ వైస్ చైర్మెన్ జీఎస్ గోపి జిల్లా నాయకులు ఆర్ఎన్ రమేష్, బి.వెంకటేష్, ఎస్.అజయ్ మాట్లాడుతూ అమరచింత లో సర్వే నెంబర్ 586-87 గుంటలు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వబడింది సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా దుంపాయికుంటలో పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగింది. దాదాపు 25 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఇచ్చిన పట్టాలకు హద్దులు చూపించడం లేదు ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన ఈ సమస్య పరిష్కారంకి నోచుకోవడం లేదు కాబట్టి గురువారం గుడిసెల ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఒక నెలలో సమస్య పరిష్కరిస్తమని హామి ఇవ్వడంజరిగింది.కానీ ప్రభుత్వాధికారులు ఇచ్చిన హామీపైన నమ్మకం లేకపోవడంతో లబ్దిదారులు గుడిసెలు 3వ రోజు వేసుకోవడం జరిగింది. అధికారులు స్పందించి వెంటనే సర్వేను ప్రారంభించాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిచో స్థలాలు హద్దులు చూపించే వరకు వివిధ రూపంలో ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఎస్.అనంతమ్మ, విజయ్, శ్యామ్, అర్జున్ కుమార్, లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాఘవ, లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య అందరి హక్కు



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

**అమరచింత,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** గురువారం అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్‌రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని అక్షరాస్యతపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సి.బాలస్వామి మాట్లాడుతూ ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుటకు కృషి చేస్తానని నాకర్తవ్యాన్ని నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి విద్య అందించేందుకు నా శాయశక్తులా కృషి చేస్తానని విద్య అందరి ప్రాథమిక హక్కు అంటూ ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మెన్ సయ్యద్ కలాంపాషా మాట్లాడుతూ పిల్లలకు వారసత్వంగా విలువైన ఆస్తులు కోట్లాది రూపాయలు ఉంటాయో లేదొ తెలియదు కాని అక్షరజ్ఞానం మాత్రం వారికి ఒక ఆయుధంలా ఎప్పటికి వెంటే ఉంటుంది దొంలించిన దొరకనిది అక్షర దానంఎంతో మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా వారి స్థితిగతులను మార్చుస్తుంది వారి కుటుంబాలను వెలుగునిస్తుంది అక్షర దానం ఎన్నటికీ తరగనిది ప్రతి ఒక్కరు తమ పిల్లల్ని చదువుటకు బడికి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పిలు స్వామి,ఉపాధ్యాయులు బీటీ కిరణ్, బాబు, రాకేష్, రమేష్, అంజుమ్ షాహి తదితరులు పాల్గొన్నారు.

## జోడో మద్దతు పాదయాత్రలో ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర రూరల్,సెప్టెంబర్8 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో గురువారం భారత్ జోడో యాత్రకు మద్దతుగా నిర్వహించిన పాదయాత్రలో టీపీసీసీ ఆర్గనైజింగ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశా ంత్‌రెడ్డి పాల్గొన్నారు.కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మద్దతుగా టీపీసీసీ,ఏఐసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఈ యాత్రను చేపట్టింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు

- చివరిరోజు పూజలందుకొన్న గణనాథులు
- వినాయకుల భారీ ఊరేగింపు
- జోరుగా అన్నదానాలు

**దేవరకద్ర రూరల్,సెప్టెంబర్8 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో కొలువుదీరిన గణనాథులను గురువారం నిమజ్జనం చేశారు. దాదాపు 9రోజుల పాటు నిత్యపూజలందుకొన్న వినాయకులను భారీ ఊరేగింపుల మద్య నిమజ్జనం చేశారు.దీంతో ఆయా గ్రామాలలోని వినాయక మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో ప్రతి ఏడాది వినాయచవితి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గణనాథులను ప్రతిష్ఠించి భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. దేవరకద్రలోని బండగేరిలో వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. అలాగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్తానంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని కోయిల్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పూజారి హరి శంకరశర్మ,చైర్మెన్ కల్వకన్యయ్యశెట్టి,గుద్దేటి మంజుల,హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అలాగే స్థానిక పోస్ట్ ఆఫీస్ దగ్గర,తీగలపుకట్ట,దళితవాడ,ఆంజనేయస్వామి, బోయవాడ, కొత్త బస్టాండు,తాయమ్మవాడ,రైలే వ్స్టేషన్ తదితర ప్రాంతాలలో కూడ ప్రతి ష్ఠించిన వినాయకులను ఆయా ప్రాంతాలలోని చెరువులలో నిమజ్జనం చేశా రు. ఈ సందర్భంగా వినాయక మండపాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్య క్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడ పాల్గొని పూజలు చేశారు.



గూరకొండలో వినాయకుడిని నిమజ్జనానికి తీసుకవెళ్తున్న చిన్నారులు

**కౌకుంట్లలో:** దేవరకద్ర మండలం కౌకుంట్లలోని శివాలయం వద్ద గురువారం వినాయక ఉత్సవాలలో అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్నకిషన్‌రావు దంపతులతో పాటు గ్రామస్థులు వినాయకుడికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే బస్వాయపల్లిలో కూడవినయకుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గూరకొండ, డోకూర్,జీన్గరాల, పేరూర్, హజిలాపూర్ తదతర గ్రామాలలో కూడ వినాయక నిమజ్జనం సందర్భంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

**అడ్డాకుల,సెప్టెంబర్8, ప్రభాతవార్త:** మండల పరిదిలోని కన్మనూరు గ్రామంలోని భగీరథ కాలనీలో వినాయక నిమజ్జనాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం పూజలు నిర్వహించిన తర్వాత మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. బొడ్డెమ్మలతో మహిళలు, కోలాటాలతో పురుషులు, ఆటలతో చిన్న పిల్లలు, వృద్దులు భజనలతో వినాయకుని చెరువు దగ్గరికి తరలించారు. అనంతరం రాత్రికి వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.



# అన్నదానం.. మహాదానం

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణామోహన్‌రెడ్డి
- ధరూర్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే



రోగుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న గద్వాల ఎమ్మెల్యే

**ధరూర్,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న అన్నదానాన్ని మించిన దానం మరోకటి లేదని పెద్దలు చెప్పారని మనిషి ఆశకు అంతులేదని అదుపు అంతకన్న ఉండదని ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది.కానీ అన్నదానంలో మాత్రం దానం తీసుకున్నవారు ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణామోహన్‌రెడ్డి అన్నారు. ధరూర్ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న గర్భిణీలకు, రోగులకు ఉచితంగా నిత్యఅన్నాదాన కార్యక్రమాన్ని గద్వాల ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్నిదానాల్లో అన్నదానం గొప్పదని ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ధరూర్ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రారంభించడం ఎంతో సంతోషకరమని అన్నదాన కార్యక్రమం నిర్విరామంగాకొనసాగాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ధరూర్ జెడ్పిటిసి మాట్లాడుతూ...ఏ దానం ఇచ్చినాదానం తీసుకున్నవారిని మనం సంతృప్తిపంచలేకపోవచ్చు కానీఅన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్నవారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చునని తెలిపారు. నిత్యం వైద్యం కోసం ఆసుపత్రికి వస్తున్న గర్భిణీలకు తానేస్వయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఆసుపత్రికివస్తున్న రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అందరికి నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ధరూర్‌ఎంపిపి నజుమునిషాబేగం, వైస్ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ స్రవంతి,సర్పంచులు,ప్రజాప్రతినిధులు,తెరాస నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో లేని పథకం రైతుబంధు

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**అడ్డాకుల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ప్రపంచంలో ఎక్కడా పకిపించని పథకం రైతుబంధు అని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిదిలోని తిమ్మాయిపల్లి తాండకు అడ్డాకుల నుండి ఆర్‌టిసి బస్సు సర్వీసును ప్రారంభించి అనంతరం తాండలో ఆసరా పెన్షన్లతో పాటు కళ్యాణలక్ష్మి చెక్కులు,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నందుకే రాష్ట్రంలో ఇన్ని పథకాలు అమలవుతున్నాయని, బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇలాంటి పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. అనంతరం విద్యుత్ ప్రమాదంలో మరణించిన పాతావత్ బీమ్లా భార్య తారమ్మకు విద్యుత్ శాఖ నుండి వచ్చిన 5 లక్షల రూపాయల చెక్కును,రైతు ముడావత్ గోపాల్ మరణించటంతో 5 లక్షల రూపాయల రైతుభీమా చెక్కును గోపాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అర్హులందరికీ పెన్షన్లు...మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులందరికీ పెన్షన్లు పంపిణీ చేస్తామని జడ్‌పిటిసి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. చాలా గ్రామాలలో ధరఖాస్తు చేసుకున్న అందరికీ పెన్షన్లు రాలేదని, అందుకు నిరాశపడవద్దని త్వరలోనే అందరికీ పెన్షన్లు అందేలా ఎమ్మెల్యేచర్యలు తీసుకుంటారని వివరించారు.ఎమ్మెల్యేను 5వందల మెజారిటీతో గెలిపించాలి... రానున్న ఎన్నికలలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని 500 మెజారిటీతో గెలిపించాలని సర్పంచు కిషన్ నాయక్ అన్నారు. తాండలో 12వందల ఓట ర్లు ఉన్నారని, గత ఎన్నికలలో300 మెజారిటీతో గెలిపించామని,రానున్న ఎన్నికలలో 500 మెజారిటీ ఇస్తామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగార్జున్‌రెడ్డి, తహసిల్దార్ కిషన్‌నాయక్, ఎంపిడిఒ మంజుల,టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఖాజాగోరి, తిమ్మాయిపల్లి తాండ, బలీదుపల్లి ఎంపిటిసిలు శాంతమ్మ, గణేష్, ఉద్యమ నాయకులు పొన్నకల్ మహమూద్, చంద్రమోహన్‌రెడ్డి, డి. శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు శ్రీకాంత్, అంజనేయులు, భాస్కర్ నాయుడు, కందూరు ఆలయం చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు రమేష్‌గౌడ్, ముడావత్ శెట్టి నాయక్, విజయ కుమార్‌రెడ్డి, సత్యారెడ్డి, జహంగీర్ గోరి, ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.



ఆసరా పింఛన్ల ధృవపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

# అసత్య ఆరోపణలు చేయటం తగదు

- జడ్‌పిటిసి రాజశేఖర్‌రెడ్డి

**అడ్డాకుల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల పరిదిలోని వివిద గ్రామాలలో సమస్యలు తీరుస్తూ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న తనపై అసత్య ఆరోపణలు చేస్తూ గురువారం ఒక పత్రికలో వచ్చిన వార్తలో వాస్తవం లేదని, ఇలాంటి తప్పుడు, అసత్య ఆరోపణలు చేయటం తగదని జడ్‌పిటిసి రాజశేఖర్‌రెడ్డి హితవు పలికారు. గురువారం మండల పరిదిలోని తిమ్మాయిపల్లి తాండలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుదవారం కురిసిన భారీ వర్షానికి చిన్న మునగాల్ చేడ్ గ్రామంలోని మెరుపు చెరువు అలుగు పారటంతో పెద్దమునగాల్ చేడ్ గ్రామానికి వెళ్లె దారిలో నీటి ప్రవాహం ఎక్కువ కావటంతో ప్రజలకు కొంత ఇబ్బంది కావటం జరిగిందని తెలిపారు. మెరుపు చెరువు అలుగుకు బ్రిడ్జి నిర్మించాలని, జడ్‌పిటిసికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని పత్రికలో తప్పుడు వార్తలు ప్రచురించారని తెలిపారు. బ్రిడ్జి నిర్మిస్తే చెరువు కట్టకు ప్రమాదం ఉందని, టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని వివరించారు. కందూరు పెద్దవాగులో నీటి ప్రవాహం ఎక్కువ కావటంతో గత సంవత్సరం, ఈ సంవత్సరం వర్నె, ముత్యాలం పల్లి, గౌరిదేవి పల్లి గ్రామాలకు వెళ్లె దారులు పూర్తిగా కొట్టుకుపోయాయని, తన స్వంత డబ్బులతో ఎన్నోసార్లు పైపులు వేసి దారులకు మరమ్మత్తులు చేశామని, ఇటీవలే వాగులో బ్రిడ్జి నిర్మాణాలకు అనుమతులు వచ్చాయని, శంకుస్థాపన చేయటం జరిగిందని గుర్తు చేశారు. జర్నలిస్టులు నిజాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని, సమస్యలపై వార్తలు రాస్తే వాటిని తప్పకుండా పరిస్కరిస్తామని, వ్యక్తిగత ఆరోపణలు చేయకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాయిపల్లి తాండ, తిమ్మాయిపల్లి సర్పంచులు కిషన్ నాయక్, ఆంజనేయులు, ఉద్యమ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, డి.శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ సభులు ఖాజాగోరి, జహంగీర్ గోరి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్‌పిటిసి రాజశేఖర్‌రెడ్డి

## విద్యార్థులకు హ్యాండ్ వాష్‌పై అవగాహన

**ఉట్కూర్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం నిడుగుర్తి గ్రామంలో స్వచ్ఛపక్వడ్ కార్యక్రమంలో భాగంగా ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలలో విద్యార్థులకు హ్యాండ్ వాష్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి విద్యార్థులు ప్రతిరోజు హ్యాండ్‌వాష్‌ను సబ్బుతో తప్పనిసరిగా చేసుకోవాలని 11 విధానాల్లో హ్యాండ్ వాష్ చేసుకోవడం ద్వారా మన చేతులపై ఉన్న మలినాలు, సూక్ష్మజీవులు తొలగిపోతాయని కావున ప్రతి ఒక్కరు పాఠశాలలోనే కాకుండా ఇంటివద్ద ఉన్నప్పుడు కూడా 11 పద్దతుల్లో సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునిత వెంకటప్ప, సుజాత, సలాం, లియాఖత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.



## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

**అడ్డాకుల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మండల పరిదిలోని బలీదుపల్లి గ్రామానికి చెందిన ఆశ వర్కర్ వరలక్ష్మీ ఊపిరితిత్తులలో నీరు చేరటంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వరలక్ష్మి వైద్య ఖర్చుల నిమిత్తం అడ్డాకుల జడ్‌పిటిసి రాజశేఖర్ రెడ్డి గురువారం 25 వేల రూపాయలను బలీదుపల్లి టీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌కు అందించారు. వరలక్ష్మి భర్త రాముకు ఆసుపత్రిలో నాయకులు శ్రీధర్ అందజేశారు. జడ్‌పిటిసి రాజశేఖర్ రెడ్డికి వరలక్ష్మి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ధశరథం

**బిజినేపల్లి,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** దేశానికి సేవ చేసిన మహానుబావుల విగ్రహాల జోలికి వస్తే చూస్తు ఊరుకోమని,కలతలు లేని గ్రామంలో విద్వేశాలు రెచ్చగొట్టడం మానుకోవాలని యంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరిగిళ్ల ధశరథం అన్నారు,గురువారం మండల పరిధిలోని శాయినిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్,జోతిరావు పూలే విగ్రహాల వద్ద సమావేశం ఏర్పాటు ఛేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలు ప్రారంబానికి సిద్దమైన తరుణంలో శాయినిపల్లిలో ఉన్న కొంతమంది అగ్రవర్ణాల వారు మహనీయుల విగ్రహాలు అక్కడ ఉండటం ఇష్టం లేక విగ్రహాలను తొలిగిస్తామని,కూల్చివేస్తామని ప్రశాంతంగా ఉన్న గ్రామంలో విద్వేషాలు రెచ్చగోట్టే విదంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఇది సరైన పద్దతి కాదని అన్నారు, విగ్రహల జోలికి వచ్చిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తిమ్మగల కుర్మయ్య,బాలస్వామి,వేంకటేష్, మదు, ఆంజి, వెంకటయ్య, బంగారయ్య,దస్తగిరి,రాములు తదితరులు ఉన్నారు,

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



నందివడ్డేమాన్‌లో వైద్య శిబిరం ప్రారంభిస్తున్న డియంహెచ్ఓ డాక్టర్ సుధాకర్‌లాల్

**బిజినేపల్లి,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** వర్షాకాలంలో వర్షాలు ఆధకంగా కురవడం వలన ఇండ్ల చట్టు ఈగలు,దోమలు వ్యాప్తి చెంది ఆనేక రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేకుంటే రోగాలు వ్యాప్తి చెందవని డియంహెచ్ఓ డా,సుధాకర్‌లాల్ పేర్కొన్నారు,గురువారం మండల పరిధిలోని నందివడ్డేమాన్ గ్రామంలో బాలవికాస మహిళ ఆబివృద్ది సంస్థ ఆద్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ.రెడ్‌క్రాస్ సోసైటి సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు,ఈ శిబిరాన్ని డియంహెచ్ఓ డా,సుధాకర్‌లాల్ ప్రారంబించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల వికాస ఆద్వర్యంలో వివిద సేవ కార్యక్రమాలు నిర్వహించడం ఆబినందనీయం ఆని ఆన్నారు, గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, రోగులకు ఆన్ని రకాల పరిక్షలు నిర్వహించి మందులను పంపిణి చేయ్యడం జరిగిందని తెలిపారు సీజనలు వ్యాధుల పట్ల ప్రజలు ఆప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్‌సెక్రేటరి స,రమేష్‌రెడ్డి,వైద్య ఆధికారులు తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు బట్టల పంపిణీ

**బిజినేపల్లి,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో వృద్దులకు గురువారం బట్టలను పంపిణి చేశారు,కల్వకుర్తిలోని కురుమిద్దే గ్రామానికి చేందిన ఎన్నారై వంగ మదర్ మోహన్‌రెడ్డి,ఆయన సతీమణి వంగ శారధలు ఖానాపూర్ గ్రామంలో దాదాపు 80 మందికి చీరలు పంచలు, మరియు 40మంది పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణి చేశారు,వారికి ఖానాపూర్ గ్రామం తరుపున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నందకిషోర్‌రెడ్డ, యంపిటిసి రఘుమారెడ్డి,కావలి వెంకటయ్య,సింగిల్‌విండో డైరక్టర్ నవీన్‌రెడ్డి,హనుమంత్‌రెడ్డి,నాగిరెడ్డి,గ్రామ పెద్దలు తదతరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గుర్తించేందుకే ప్రగతి యాత్ర

- బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని



**పాన్‌గల్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** రగామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు కొల్లాపూర్ ప్రగతి యాత్ర చేపడుతున్నట్లు బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు సంఘనమోని అన్వేష్ అధ్యక్షతన శక్తి కేంద్ర ఇంచార్జిలు ముఖ్య నాయకులు సమావేశాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి సుధాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు,కమలంజెండా కొల్లాపూర్ ప్రజలకి అండ అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, ఒక్క కొల్లాపూర్ నియోజకవర్గంలోనేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలుబీజేపీ వైపు చూస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కమలం వికసించడం ఖాయ మని ఆయనధీమా వ్యక్తం.ఈ కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ మోటర్‌లను దొంగలించిన ముఠాను పట్టుకున్న పోలీసులు



**కేటిదొడ్డి సెప్టెంబర్8 ప్రభాతవార్త :** గురువారం నిందితుల నుండి 9 విద్యుత్ మోటర్లును, 3 బైక్‌లు, 6 సెల్‌ఫోన్‌లు స్వాదీనం గత కొన్ని రోజులుగా కేటిదొడ్డి మండల లో పలు గ్రామాల పరిధిలోని రైతుల వ్యవసాయ పొలాలలో రాత్రి సమయాలలో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ మోటర్లను దొంగలిస్తున్న విషయం పోలీస్‌ల దృష్టికిరాగ వారిపై నిఘా ఉంచిన కేటిదొడ్డి పోలీసులు దొంగల ముఠాను ఎట్టకేలకు పట్టుకొని వారి నుండి 9 విద్యుత్ మోటర్లు, 3బైక్‌లు, 6 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకొని 5గురు నిందితులను వారికి సహకరిస్తున్న రఫిను రిమాండ్‌కు తరలించడం జరిగింది. వివరాలు...బుధవారం సాయంత్రం సమయం 04.00 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ మరియు సిబ్బంది పోలీస్ స్టేషన్ ముందర వెహికల్ చెకింగ్ చేస్తుండగా గువ్వలదిన్నేకు చెందిన ఉరుకుందు,కృష్ణమోహన్‌రెడ్డి, రాఘవేంద్ర మరియు కర్నాటక రాష్ట్రం వడ్లం దొడ్డికి చెందిన విక్రమాసింహారెడ్డి హోనప్ప వన్నప్పలు 5 మంది కలిసి 3 మోటర్ సైకిళ్లపై అనుమానస్పదంగా ఉండడంతో వీరిని పోలీసులు పట్టుకొని విచారించగా గత కొన్ని నెలల నుంచి చుట్టూ పక్కల గ్రామాలలో మరియు కర్నాటక రాష్ట్రంలోని యాపదిన్నె లిమిట్స్‌లో రాత్రిపూట మొటరు దొంగతనాలకు పాల్పడుతూ ఉంటారు.స్వాదినపర్చుకొని దొగతనాలు చేస్తున్న 5 గురు నిందితులను మోటర్లును కొంటున్న మెకానిక్‌షాప్ రఫిని గురువారం రిమాండ్‌కు తరలించనైనది.ప్రస్తుతం హైదరాబాద్‌కు చెందిన ఇర్ఫాన్ పరారీలో ఉన్నాడు.ఈ కేసును చేధించడంలో కార్యక్రమంలో ఎస్ఐ కురుమయ్య, పోలీస్ సిబ్బంది తిమ్మప్ప హాజిబాషా, జ్యోతికాంత్‌లు పాల్గొన్నారు.

## పట్టణంలో ఇంటింటా ఫీవర్ సర్వే

**అచ్చంపేట, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** జిల్లా వైద్యాధికారి సూచనల మేరకు పట్టణంలో గురువారం మున్సిపల్ ఛైర్మన్ నరసింహగౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ ఉప మలేరియా అధికారి అశోక్‌ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని వార్డులలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులను పంపిణీ చేశారు. దోమద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్లల్లో నీటిలో దోమలకు సంబంధించిన లార్వాను తొలగించడం, టైఫాయిడ్, కలరా, కరోనా బూస్టర్ డోస్ తీసుకుని వారి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమం వారం రోజులపాటు పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యపర్యవేక్షకుడు హనుమంతు, ఆరోగ్య కార్యకర్తల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**అచ్చంపేట, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోజు రోజుకు విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రుల పాలవుతున్నారని దానికి కారణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర యువసేన అధ్యక్షులు సింకరి శివాజీ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రగతి కళాశాల నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు విద్యార్థులు రాష్ట్రం నలుమూలల ఆసుపత్రికి వెళ్లడానికి కారణం విద్యాశాఖ మంత్రి అన్నారు. ఎక్కడ చూసినా ఫుడ్ పాయిజన్ కేసులు కనిపిస్తున్నాయని, ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం విద్యార్థులకు మూడు పూటల నాణ్యమైన భోజనం పెట్టలేని ఈ ప్రభుత్వం ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అంటూ ఆగ్రహం వ్యక్_ం చేశారు. గల్లి నుండి రాష్ట్ర రాజధాని వరకు విద్యార్థులు సమస్యలతో సమతమవుతున్నారని అన్నారు. విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలకు బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఓట్లు, సీట్లు తప్ప వేరే ధ్యాస లేకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన కురిసినట్లు మౌనంగా ఉండడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతుందని ఇదిమంచి పద్ధతి కాదని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువసేన ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు వినోద్‌నాయక్, యువసేన రాష్ట్ర కార్య సమితి సభ్యులు జంపులసాయి, విద్యార్థిసేన జిల్లా అధ్యక్షులు ఎడ్ల మారుతి, యువసేన నాగర్ కర్నూల్ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేష్, ప్రగతి కళాశాల విద్యార్థులు ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి నుంచి బీఎస్పీలో చేరిన ఎక్బాల్

**చిన్నచింతకుంట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** చిన్నచింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామంలో షేక్ ఇక్బాల్ టిడిపి నుంచి బహుజన సమాజ్ పార్టీలో గురువారం చేరడం జరిగిందని బీఎస్పీ దేవరకద్ర నియోజకవర్గ ఇంఛార్జి బి. సంతోష్‌రెడ్డి మండల బీఎస్పీ ఇంఛార్జి తోకల కృష్ణ ఆధ్వర్యంలో గురువారం బీఎస్పీ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. బీఎస్పీతోనే బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యంపై దృష్టి సారించాలని వారు తెలిపారు.

## ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరీ కటాఫ్ మార్కులు యథావిధంగా ఉంచాలి

**మహబూబ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో కటాఫ్ మార్కులు యథావిధంగా ఉంచాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకంలో రిజర్వేషన్ల అమలులో రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల సుమారు 6లక్షల మంది అభ్యర్థులలో ఈవెంట్స్‌కు మెయిన్స్‌కు దాదాపు 4లక్షల మంది అర్హత కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓసీలకు 80 నుండి 60శాతం, బీసీలకు 70 నుండి 60శాతం మార్కులకు తగ్గించి ఎస్సీలకు మాత్రం 60శాతం మార్కులుగానే ఉంచారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పున పరిశీలన చేసి కటాఫ్ మార్కులు యదావిధంగా ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు మాణిక్యంరాజు, నాయకులు సత్యం, సురేష్, వంశీ పాల్గొన్నారు. ఆదివిష్ణువర్ధన్, భాను ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు 30లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**మహబూబ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** జడ్చర్ల మండలం మల్లె బోయినపల్లి దగ్గర ఉపాధి కూలీలు ప్రయాణిస్తున్న ట్రాక్టర్‌ను కంటైనర్ ఢీకొట్టగా మృతి చెందిన ఉపాధి కూలీల కుటుంబాలకు ప్రభుత్వం 30 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్. కురుమూర్తి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కడియాల మోహన్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రమాదంలో ఆలూర్ గ్రామ పంచాయతీ వర్కర్ కృష్ణయ్య, కూలీలు లలిత, చాకలి యాదయ్య మరణించారని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

**ఉప్పునుంతల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ గ్రామ పంచాయతీల అవార్డులపై గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. అవార్డులపై పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో నిర్వహించిన అభివృద్ధిపై నివేదిక సమర్పించాలని పంచాయతీ కార్యదర్శులు అందించిన నివేదిక ప్రకారం జాతీయ అవార్డులు ఇవ్వనున్నట్లు ఎంపిడిఓ విజయభాస్కర్ సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విజయభాస్కర్‌తో పాటు ఎంపిఓ నారాయణ, ఇంఛార్జి కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

**ఇటిక్యాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** మండల పరిధిలో ఉన్న పోలింగ్ బూతులలోని ప్రతి ఓటరు వారి ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాలని అలాగే 18 ఏళ్లు కలిగిన వారు కొత్తఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని ఎపిఎం శోభారాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం, మునగాల, నక్కలపల్లి, ఆర్. గార్లపాడు, బీచుపల్లి, బట్లదిన్నె గ్రామాలో ఓటుహక్కు కలిగిన వారు వారి ఓటర్‌కు అనుసంధానం కోసం ఆధార్‌కార్డు నంబర్‌ను నమోదు చేసుకోవాలని గ్రామ ప్రజలకు వివరించారు. అలాగే 17 సంవత్సరాలు పూర్తవుతున్న వారు కొత్తగా ఓటుహక్కు కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పంపిణీ చేసిన గోడ పోస్టర్ల ద్వారా గ్రామాలలోని ప్రజలకు ఎపిఎం శోభారాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇందిరాక్రాంతి సిసిలు, పంచాయతీ కార్యదర్శులు బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకుల ధర్నా

**గోపాల్‌పేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** గోపాల్‌పేట సమీపంలో రెండు కోట్ల రూపాయలతో చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా నాణ్యవంతంగా పూర్తి చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఆర్ఎన్‌బి రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు గోపాల్‌పేట నుండి బుద్దారం వెళ్లే ఆర్‌ఎన్‌బి రోడ్డుపై కొత్తగా బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారు. పక్కన వరి పొలాల్లో తాత్కాలికంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు. తాత్కాలిక రోడ్డు ఒక్క పైప్ వేసి మట్టి రోడ్డు వేయడం వల్ల సోమవారం కురిసన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి అఉలుగులు పారి తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో హైదరాబాద్, నాగం కర్నూల్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులు 3 రోజులుగా బంద్ అయ్యావని వారు విమర్శించారు. అంతే కాకుండా బ్రిడ్జి నిర్మాణం పనులు నాణ్యవంతంగా ఎత్తును పెంచుతూ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివన్న, కొంకి వెంకటేష్, సుధాకర్ రావు, బాలయ్య మేస్త్రి, శ్రీను, తదితరులు ఉన్నారు.

**తాత్కాలిక రోడ్డు ఏర్పాటుతో బస్సుల పునరుద్దరణ:** గోపాల్‌పేట సమీపంలో రెండు కోట్లతో చేపడుతున్న బ్రిడ్జి దగ్గర ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో 3 రోజులు బస్సు బంద్ కావడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయంపై అధికారులు స్పందించి గురువారం తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డుపై కొత్తగా మూడు పైపులు వేసి కాంట్రాక్టర్లు, ఆర్‌ఎన్‌బి అధికారులు మరమత్తులు చేపట్టారు. దీంతో బస్సుల రాకపోకలు జరిగాయి.

## అతి పునారతమైన జమ్మిచెట్టు తొలగింపు

### ఆందోళన చేసిన బీజేపీ, హిందూ సంఘాల నాయకులు

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** వంద ఏళ్ల చరిత్ర గల జమ్మి చెట్టు కనుమరుగయ్యింది. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల అతిపూనారతనమైన జమ్మి చెట్టును అధికారులు తొలగించారు. దీంతో స్థానిక బీజేపీ కౌన్సిలర్ తో పాటు పలువురు బీజేపీ, హిందూ సంఘాల నాయకులు అడ్డుకోవడంతో ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ తో పాటు హిందూ సంఘాల నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ పోలీసుల సాయంతో అధికారులు తొలగించారు. దసరా పండుగా నాడు హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే జమ్మి చెట్టును స్థానిక కౌన్సిలర్, హిందూ సంఘాల నాయకులకు ఎలాంటి సమాచారం లేకుండా ఎలా తొలగిస్తారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వందల ఏండ్ల చరిత్ర కలిగిన జమ్మి చెట్టును రోడ్ల విస్తరణలో భాగంగా అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా తొలగించడం ఎంత వరకు సమంజసం అని, త్వరలో దసరా పండుగ పెట్టుకొని హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే జమ్మి చెట్టును తొలగించడం హిందూమనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందన్నారు. స్థానిక కౌన్సిలర్‌తో పాటు హిందూ సంఘాల నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలా తొలగిస్తారని మున్సిపల్ కమిషనర్ ప్రశ్నిం చగా ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని నిరలక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి సమాధానం చెప్పాల్సిన అవసరం అధికారులపై ఉందని మండిపడ్డారు. వనపర్తి అభివృద్ధి జరుగు తుందంటే మొట్టమొదటగా సహకరించే వాళ్లము మేము కానీ అధికారులు తమ ఇష్టారీతిగా హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా జమ్మి చెట్టు ను తొలగించడం దుర్మార్గపు చర్య అని సంతోష్ కుమార్‌ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ నిర్లక్షపు అహంకారదోరణి పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.



వంద ఏళ్ల చరిత్ర గల జమ్మి చెట్టును తొలగిస్తున్న సంబంధిత అధికారులు

# హైదరాబాద్ యువతి మానాజిపేటలో దారుణ హత్య

- ప్రేమ పేరుతో యువతి బలి..
- 3 సంవత్సరాల నుండి ఇద్దరి మధ్య ప్రేమ పరిచయం
- ఉద్రిక్తత పరిస్థితుల మధ్య మృతదేహం వెలికితీత

**ఖిల్లాఘనపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మానాజిపేట గ్రామంలో సాయిప్రియ (20) మహిళను ప్రేమ పేరుతో గ్రామానికి రప్పించి మానాజిపేట గ్రామానికి చెందిన బత్తిని శ్రీశైలం యాదవ్ గ్రామ శివారులోని కెనాల్ కాలువ పక్కన హత్య చేసి పాతి పెట్టడం జరిగింది. హతమార్చిన దుర్ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ కాటేదాన్ ప్రాంతానికి చెందిన వెంకటేష్ బుచ్చమ్మల పెద్ద కుతురు మృతురాలు సాయిప్రియగా కుటుంబ సభ్యులా తెలిపారు. నిందితుడు శ్రీశైలం యాదవ్ 3 సంవత్సరాల నుండి ప్రేమాయణం నడిపి కరోన సమయంలో సొంత గ్రామం మానిజిపేటకు చేరుకున్న అనంతరం వారి మధ్య సంబంధాలు తెగిపోయినట్లు తెలిసింది. అనంతరం గత 3 నెలల క్రితం స్నాప్ షాట్‌లో పరిచయం ఏర్పడి మళ్లీ వారి మధ్య సంబంధాలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో అమ్మాయితో మాట్లాడడానికి నిందితుడు శ్రీశైలం స్వంత గ్రామం అయిన మానాజిపేటకు అమ్మాయిని రప్పించాడు. గ్రామం శివారు ప్రాంతంలో 2గంటల పాటు



మృతదేహాన్ని వెలికి తీస్తున్న దృశ్యం



మృతురాలు సాయిప్రియ (ఫైల్)

కలిసి ముచ్చటించుకున్న అనంతరం పెళ్లి విషయంలో తగాదా రావడంతో అమ్మాయినిచున్నీతో ఊపిరి ఆడకుండా చేసి హతమార్చాడు. నిందితుడు గ్రామంలో పాడి రైతుగా ఉంటూ పాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రేమ పెళ్లి కి పెద్దలు అంగీకరించడం లేదని దురుద్దేశంతో అమ్మాయి ని హత్య చేసినట్లు తెలిసింది. హైదరాబాద్ మైలార్‌దేవరపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, సీఐ పవన్ కుమార్ కథనం ప్రకారం మృతురాలు సాయిప్రియ హైదరాబాద్ ప్రాంతంలోని కాటేదాన్ కాలనీలో నివాసం ఉంటూ డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతుందని తెలిపారు. మృతురాలు సాయిప్రియకు మూడు సంవత్సరాల క్రితం మానాజిపేట గ్రామానికి చెందిన శ్రీశైలం యాదవ్ ల మధ్య పరిచయం ప్రేమగా మారింది. మృతురాలు ఈనెల 5వ తేదీన ఇంట్లో చెప్పకుండా హైదరాబాద్ నుండి బయలుదేరి బూత్పూరుకు చేరుకుంది. అక్కడి నుండి నిందితుడు శ్రీశైలం ద్విచక్ర వాహనంపై కందూరు మీదుగా మానాజిపేట గ్రామానికి తీసుకువచ్చాడు. వారిద్దరు శారీరకంగా కలిసిన అనంతరం హత్య చేశాడు. మృతురాలు తండ్రి వెంకటేష్ మైలార్‌దేవరపల్లి హైదరాబాద్ పోలీస్ స్టేషన్‌లో అమ్మాయి తప్పిపోయినట్లుగా ఫిర్యాదు చేయడం జరిగింది. హంతకుడు బత్తిని శ్రీశైలం యాదవ్ పై అనుమానం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేశారు. గత 4రోజులుగా హంతకుడి ఇంటికి మృతురాలి బంధువులు చేరుకొని విచారించగా అమ్మాయి ఆచూకీ తెలియదని చెప్పినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో హత్యా వార్త తెలియడంతో పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు శ్రీశైలం యాదవ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. ఈనెల5వ తేదీన అమ్మాయిని మానాజిపేటలో హంతకుడు అమ్మాయి కలిసి తిరిగినట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం అమ్మాయిని చున్నీతో ఉరివేసి చంపినట్లు పేర్కొన్నారు. అమ్మాయిని చంపిన అనంతరం హంతకుడు శ్రీశైలం యాదవ్ తన బావమర్ది లంకెల శివ సహాయంతో మృతదేహాన్ని బొందతీసి పాతిపెట్టినట్లు తెలిపారు. విచారణ అనంతరం ఘటన స్థలానికి చేరుకొని పాతిపెట్టిన మృతదేహాన్ని వెలికి తీసి వైద్యుల సహాయంతో అక్కడే పోస్టుమార్టు నిర్వహించి మృతురాలి బంధువులకు అప్పగించారు. సంఘటన స్థలానికి హంతకుడిని తీసుకురావడంతో ఒక్కసారిగా మృతురాలి బంధువులు హంతకుడిపై దాడి చేయపోగా పోలీసులు లాఠీలకు పని చెప్పారు. ఉద్రిక్తత పరిస్థితుల మధ్య మృతదేహాన్ని మృతురాలి బంధువులకు పోలీసులు అప్పగించారు. సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్ గౌడ్ గట్టి బద్రతా చర్యలు చేపట్టారు.



ఉద్రిక్తత పరిస్థితుల మధ్య మృతురాలి బంధువులు



లాఠీలతో చెదరగొడుతున్న పోలీసులు

## ప్రజల బాగోగులు పట్టించుకోని సిఎం ఉండి లేనట్లే..

- వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**గోపాల్‌పేట, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల బాగో గులు పట్టించుకోని ముఖ్యమంత్రి ఉండిలేనట్లేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్‌షర్మిల ఘాటుగా విమర్శించారు. ఆదయాత్రలో భాగంగా గురువారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా నుండి వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పొల్కెపాడు గ్రామాపికి చేరుకుంది ఈ సందర్భంగా ప్రజలతో



మాటాముచ్చట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కష్టాలు చూడని ముఖ్యమంత్రి ఉన్నటేనట్టేనని మన ఓట్లు వేసి గెలిపిస్తే ఆయన మాత్రం ఫాంహౌస్‌లో భోగభాగ్యాలు అనుభవిస్తున్నాడని ఆమె అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు భూములు ఇస్తే కేసీఆర్ ధరణి పేరుతో లాక్కున్నారని ఆమె అన్నారు. ధరణి పథకం కేవలం అధికార పార్టీ నేతల కబ్జా కోసమేనని ఎద్దేవ చేశారు. కేసీఆర్ చేతిలో బంగారం లాంటి రాష్ట్రం పెడితే సర్వనాశనం చేశారని అన్నారు. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని నేడు రూ.4లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారని విమర్శించారు. 8ఏళ్ల పాలనలో ఏఒక్క హామీ కూడా నెరవేర్చలేదని పథకాలు కేవలం మోసపూరితమేనని ఆమెఅన్నారు. ఇవాళ రాష్ట్రాన్ని మద్యం అమ్మకాలతో నడపాల్సిన పరిస్థితి దాపురించింద న్నారు. ప్రతి కుటుంబం మీ రూ.4లక్షల అప్పులు మోపారని వివరించారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలంటే కేవలం ఓట్లతో సమానం అని ఓట్లు వేయడానికి మాత్రమే ముఖ్యమంత్రికి పనికి వస్తారని ఆమె విమ ర్శించారు. ఓట్లు వేయించుకొని మంచి మాటలు చెప్పి గెలి చాక మొహం చాటేస్తాడని ఫాం హౌస్ లోకి వెళ్లిపో తారని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యా క ప్రజల కోసం తపించేవాడని రచ్చబండ కార్యక్రమానికి వెళ్తూ రాజశేఖర్ రెడ్డి చనిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో బీజేపీ కాంగ్రెస్‌లు కేసీఆర్ కు అమ్ముడుపోయే పార్టీలని ఎద్దేవ చేశారు. కేంద్రంలో బీజేపీ రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి మోసం చేశారని విమర్శిం చారు. కేసీఆర్ అరాచకాలను ఎత్తి చూపడానికే పాదయాత్ర చేస్తున్నాని నా పాదయాత్ర రెండు వేల కిమీ పూర్తి అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ బూజుల వెంక టేశ్వర్‌రెడ్డి, జిల్లానాయకులు కె. తిరుపతయ్య, వనపర్తి మండల అధ్యక్షుడు శ్యామ్, అధజకార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, ప్రజార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు నీలం రమేష్, అధికార ప్రతినిధి సత్యవతి, కాంతయ్య, రాజశేఖర్, రామాంజనేయులు ప్రణయ్ కుమార్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు మద్దతుగా పాదయాత్ర

**అచ్చంపేట అర్బన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఏఐసిసి నేత రాహుల్‌గాంధి భారత జోడో యాత్ర ప్రారంభం కావడంతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు భారత్ జోడో యాత్రకు మద్దతుగా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి పాదయాత్రను ప్రారంభించడం జరిగిందని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, టిపిసిసి ఉపాధ్యక్షుడు డా. మల్లురవి తెలిపారు. పాదయాత్రలో భాగంగా రంగాపూర్ నిరంజన్‌షావలీ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాదయాత్ర కొనసాగడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర సాఫీగా ఎలాంటి ఆటంకాలు, అనారోగ్య పరిస్థితులు, వాతావరణ అవరోధాలు జరగకుండా రాహుల్‌గాంధి 3500ల మైళ్లను అధిగమించి భారతదేశాన్ని మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని చేపట్టిన యాత్ర దిగ్విజయంగా కొనసాగాలని మల్లికార్జునస్వామి ఆశీస్సులు రాహుల్‌గాంధికి ఎల్లవేళలా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రామనాథం, శ్రీనివాసులు, గౌరీశంకర్, బాబా, శివ, నర్సయ్య యాదవ్, అజయ్, మహేష్, లచ్చు, లాల్య, బాలు, శంభు వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, పార్టీ బాధ్యులు కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.




పాదయాత్ర ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

## విద్యార్థులు తమ కలల సాకారానికి నిరంతరం శ్రమించాలి

**వెల్దండ, సెప్టెంబర్8, ప్రభాతవార్త:** విద్యార్థినీ, విద్యార్థులు తమ కలల సాకారానికి నిరంతరం శ్రమించాలని ఉప్పల ట్రస్ట్ ఛైర్మన్, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో గురువారం జెడ్పీహెచ్‌ఎస్, మోడల్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులను వెల్దండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, తలకొండపల్లి మండల ఎంపీపీ తిర్మణి నిర్మల శ్రీశైలంగౌడ్‌తో కలిసి ఉప్పల ట్రస్ట్ ఛైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌లు అందించారు. మోడల్ ప్రిన్సిపాల్ పుష్పలత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన భావాలను అలవర్చుకోవాలని సూచించారు. భావి భారత పౌరులుగా ఎదిగేందుకు అవసరమైన ఉన్నత విద్యను అభ్యసించాలని, ఆ సమయంలోనే తమ కలలను సాకారం చేసేందుకు ప్రణాళికలు చేసుకోవాలి. రాజకీయాలకతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నానని, పేదరిక నిర్మూలన జరగాలంటే చదువు ఒక్కటే మార్గమన్నారు. ఆ మార్గం ద్వారా మనం ఎదగడంతో పాటు మన చుట్టు ప్రక్కల వారిని ఎదిగేందుకు కృషి చేయవచ్చునన్నారు. ఉప్పల ట్రస్ట్ ద్వారా ఎంతో మంది విద్యార్థులను ఆదుకున్నానని, వారు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు విధేయులండాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారా సంవత్సరానికి కోటిపైననే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో చిత్తరంజన్ పాడిన పాటలు విద్యార్థులను ఉత్తేజపరిచాయి. కార్యక్రమంలో గిరిజన మహిళా నాయకురాలు సుశీల, నాయకులు ఉప్పు ఆంజనేయులు, సర్పంచ్ లక్ష్మణ్, పూరి రమేష్, జంగయ్య, బుచ్చిబాబు, విజయ్, ఎర్ర శ్రీను, యాదయ్య, వైస్ ప్రిన్సిపాల్ రాధకృష్ణతో పాటు ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## రక్తదానంతో ప్రాణదాతలుగా నిలువండి



**కల్వకుర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రక్తదానంతో ప్రతి ఒక్కరు ప్రాణదాతలుగా నిలువాలని, తోటి వ్యక్తిని ప్రాణప్రాయం నుంచి కాపాడేది రక్తదానమని లయన్స్‌క్లబ్ డి స్ట్రిక్ గవర్నర్ జూలూరి రఘు, మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, జూలూరి రమేష్‌బాబు, మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యంలు అన్నారు. రక్తం కొరతగా ఉన్న సమయంలో రక్తదానం చేయడం నిజంగా హర్షించదగిన కార్యక్రమం అని వారు పేర్కొన్నారు. కల్వ కుర్తి ప్రముఖ వైద్యులు డాక్టర్ దామోదర్‌రెడ్డి 75వజన్మదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో రక్తదానం శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నింటికన్న రక్తదానం మిన్న అన్నారు. మీరిచ్చే రక్తంతో ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడటంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ఈ శిబిరంలో 75 మంది రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలువడం అభినందనీయమన్నారు. శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 12 మంది విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. తిలక్‌నగర్ కాలనీలో 75 మొక్కలు నాటి హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. చారకొండ మండల కేంద్రంలో రక్తదాన శిబిరంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా వెల్దండ మండల పరిధిలోని కుప్ర పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. రోడ్డు ప్రక్కన చిరు వ్యాపారాలు నిర్వహించుకునే వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, రీజియన్ ఛైర్మన్ బావండ్ల వెంకటేష్, జోన్ ఛైర్మన్ రాంరెడ్డి, లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ దామోదర్‌రెడ్డి, డాక్టర్ శివరాం, పీఆర్ఓ పాషా తదితరులు ఉన్నారు.

## వాగు దాటుతుండగా గల్లంతైన అధ్యాపకుడి మృతదేహం లభ్యం

**మదనాపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఊకశెట్టి వాగు వరదలో గల్లంతైన ఆత్మ కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన అధ్యాపకుడు ఆకుల కురుమూర్తి మృత దేహం గురువారం ఉదయం రామన్ పాడు జలాశయం బ్యాక్ వాటర్ గోపెన్‌పేట సమీపంలో తేలడంతో మత్స్య కారులు గుర్తించి పోలీసులకు సమా చారం అందించారు. తక్షణమే ఎస్ఐ మంజునాథ్ రెడ్డి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని మత్స్యకారుల సహకారంతో మృతదేహాన్ని బయటకు తీసుకువచ్చి పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కురుమూర్తి మృతి చెందడం పట్ల కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరు అయ్యారు.



నీటిలో లభ్యం అయిన మృతదేహం

## నీట్ 2022 ఫలితాలలో విజయఢంకా మోగించిన రిషి కళాశాల

-వందకు పైగా మెడికల్ సీట్లు సాధించి రికార్డు సృష్టించిన రిషి



**మహబూబ్‌నగర్, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** నీట్ 2022 ఫలితాలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన రిషి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి తన రికార్డును తానే రిషి తిరగరాసింది. ఫరియా శిరీన్ 648 మార్కులతో జిల్లాలోనే మొదటి ర్యాంకు సాధించింది. అదేవిధంగా వైష్ణవి గోవర్ధన 626 మార్కులు సాధించడంతో పాటు శ్రీపాద వల్లభరెడ్డి 624, శివకార్తీక్ 610 మార్కులు సాధించారు. అదేవిధంగా 100కు పైగా మంది విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల సలహాదారు వెంకటయ్య మాట్లాడుతూ సాధారణ విద్యార్థులను వైద్యులుగా మార్చేందుకు గత ఐదేళ్లుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా తమ కళాశాలలో విద్యార్థులకు బోధన చేయడం జరిగిందని, అతి తక్కవ మంది విద్యార్థులతోనే మరోసారి వందకు పైగా మెడికల్ సీట్లు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

**కృష్ణ, సెప్టెంబర్8 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల కేంద్రంలోని లబ్దిదారులకు నూతన ఆసరా పింఛన్లు, ప్రొసీడింగ్, ఐడి కార్డులను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ముడుమాల్ గ్రామ రైతు వేదిక భవనంలో ముడుమాల్‌కు 54, మురహరిదొడ్డికి 16, గుడెబల్లూరు గ్రామ రైతు వేదిక భవనంలో 180 మంది లబ్దిదారులకు నూతన ఆసరా పింఛన్లు, ప్రొసీడింగ్, ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పూర్ణిమ పాటిల్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయప్పగౌడ, ప్రధాన కార్యదర్శి మోనేష్, జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు చేగుంట గ్రామ సర్పంచ్ వై. శివప్ప, కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్, ముడుమాల్ గ్రామ సర్పంచ్ తాయమ్మ, ఆంజనేయులు, మురహరిదొడ్డి గ్రామ సర్పంచ్ దేవేంద్రప్ప, గుడెబల్లూరు సర్పంచ్ మహాదేవమ్మ, టిఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్, గజ్జి ఆంజనేయులు, మాగనూరు జడ్పీటిసి వెంకటయ్య, ఎంపిడిఓ శ్రీనివాసులు, అశోక్‌గౌడ్, ఎల్లారెడ్డి, మహదేవ్, నాగప్ప పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**రాజాపూర్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన చుక్క లచ్చమ్మ (85) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన చింపోడ్ అభిమన్యురెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో సురెందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, భీమయ్య, ఆంజనేయులు, గోపాల్, నర్సింలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## ప్రమాద బాధితుడికి మాజీ ఎంపీపీ ఆర్థిక సాయం

**వెల్దండ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడి వీఆర్ఎ గణేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ జయప్రకాష్ ప్రమాద బాధితుడిని పరామర్శించి తన వంతుగా రూ.5వేల ఆర్థిక సహయం అందించి గణేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

### వరి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**పెబ్బేరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని వరి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి పరిశీలించినట్లు వ్యవసాయ అధికారి చంద్రమౌళి తెలిపారు. వ్యవసాయశాఖ సూగూరు గ్రామంలో వానాకాలం సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి బిందు నమోదు చేశారు. అట్టి వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించడం జరిగింది. గ్రామంలో సాగు చేసిన వరి పంట వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా వరి పంటలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ బిందు, రైతు సోదరులు పాల్గొన్నారు.